

Registered No : APTEL/25/A0818

ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక



శనివారం 03-10-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :107 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

కేఎల్ యూనివర్సిటీలో భారీ అగ్నిప్రమాదం!



కేఎల్ యూనివర్సిటీలో భారీ అగ్నిప్రమాదం

ఐదో అంతస్తులోని సెంట్రల్ లైబ్రరీలో మంటలు

క్షణాల్లో లైబ్రరీ అంతటా వ్యాపించిన మంటలు

వేలాది పుస్తకాలు, ఫర్నిచర్ అగ్నికి ఆహుతి

షార్ట్ సర్క్యూట్‌తోనే ప్రమాదమని ప్రాథమిక అంచనా

సకాలంలో స్పందించిన ఫైర్ సిబ్బంది..

రాత్రివేళ ప్రమాదం.. తప్పిన పెను ప్రాణనష్టం

‘ఆంధ్రా బిడ్డగా భావించండి’!

తెలుగులో అదరగొట్టిన అనంత్ అంబానీ

చంద్రబాబుపై అనంత్ ప్రశంసలు

రాయలసీమకు భారీ హార్టికల్చర్ హబ్

రైతుల కోసం అగ్రికల్చర్ స్కూల్

లక్ష కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

రైతు ఆదాయంపై టెక్నాలజీ ఫోకస్

అనంత్‌ను తెలుగు ముద్దుబిడ్డ అన్న బాబు



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): రాయలసీమ ప్రాంతంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించడం కోసం.. లక్ష కోట్ల రూపాయల ఏర్పాటు చేయనున్న ‘ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ’ పనులకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సీఎం చంద్రబాబు నాయుడు శుక్రవారం మదనపల్లెలో శంకుస్థాపన చేశారు. ఈ భారీ ప్రాజెక్టులో భాగంగా రిలయన్స్ సంస్థ సహకారంతో ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్‌ను కూడా ఏర్పాటు చేయనున్నారు. దీంతో ఈ కార్యక్రమానికి ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనంత్ అంబానీ కూడా హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో ప్రసంగించిన అనంత్ అంబానీ తెలుగులో మాట్లాడి ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. నమస్కారం.. అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన అనంత్ అంబానీ.. 25 ఏళ్ల క్రితం హైదరాబాద్‌కు ఐఎస్‌బీని తీసుకొచ్చిన చంద్రబాబు.. ఇప్పుడు రైతుల కోసం మరో ఐఎస్‌బీని రాయలసీమకు తీసుకొస్తున్నారని కొనియాడారు.

2 లో

విమాన ఘటనపై పైలట్ స్పందన

మోదీ ఫోన్‌తో భావోద్వేగానికి గురైన స్మిత్

“మీరే నాకు ఆదర్శం” అన్న పైలట్

దాడిలో తీవ్రంగా గాయపడ్డ స్మిత్

పైకి లేవకపోతే చనిపోతానని భయం

ప్రమాద సమయంలో హనుమాన్ చాలీసా

కాక్‌పిట్ తెరవడానికి తీవ్రంగా శ్రమ

ప్రయాణికుల ప్రాణాల కోసం పోరాటం

2 లో

ఏపీలో కరువు అలర్ట్!

ఏపీలో 388 కరువు మండలాలు

283 మండలాల్లో తీవ్ర కరువు


105 మండలాల్లో మధ్యస్త కరువు

53.4 శాతం వర్షపాత లోటు

ఎల్‌నినోతో కరువు తీవ్రత

శాస్త్రీయ పరిశీలనతో మండలాల ఎంపిక

రైతులకు పరిహారం, రుణ రీషెడ్యూల్



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): తీవ్రమైన ఎల్ నినో ప్రభావం కారణంగా నైరుతి రుతుపవనాల కాలం, ఖరీఫ్--2026 సీజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నెలకొన్న విషయం తెలిసిందే. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 21 జిల్లాల పరిధిలో గల మొత్తం 388 మండలాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా అధికారికంగా ప్రకటిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో ఏకంగా 283 మండలాలను తీవ్ర కరువు ప్రాంతాలుగా, మరో 105 మండలాలను మధ్యస్త కరువు మండలాలుగా వర్గీకరించింది.

బస్సు కండక్టర్‌గా సీఎం విజయ్

బస్సులో కండక్టర్‌గా సీఎం విజయ్ సడెన్ ఎంట్రీ

మహిళలకు స్వయంగా ఫ్రీ టికెట్లు ఇచ్చిన విజయ్

ప్రయాణికులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్న సీఎం

విజయ్‌కు చాక్లెట్లు ఇచ్చిన కాలేజీ విద్యార్థినులు

ఆర్డినరీ నుంచి డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులకు విస్తరణ

ఉచిత ప్రయాణంతో 84 లక్షల మంది మహిళలకు లబ్ధి

బస్సులో విజయ్ సందడి.. వీడియో వైరల్

2 లో

ఫామ్-6 మార్పులపై రాహుల్ ప్రశ్న!

ఫామ్-6 మార్పులపై రాహుల్ గాంధీ ప్రశ్నలు

ఆన్‌లైన్ ఫామ్-6ను ఎవరు మార్చారంటూ నిలదీత

టీసీఎస్‌కు ఆదేశాలు ఎవరిచ్చారంటూ ప్రశ్న

మార్పులకు ఎవరు ఆమోదం తెలిపారన్న రాహుల్

ఈసీ కమిషనర్ల అభ్యంతరాలపై చర్చ

డిక్లరేషన్ ఫారాన్ని ఈసీ ఉపసంహరణ

ఫామ్-6 మార్పులపై కొనసాగుతున్న వివాదం

2 లో


అవినాశ్ రెడ్డికి ఈడీ నోటీసులు!



2 లో

న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): కడప ఎంపీ అవినాశ్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది. వైఎస్ వివేకానంద హత్య కేసులో ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 14న విచారణకు హాజరవ్వాలని ఆదేశించింది. వివేకా హత్యకు ముందు జరిగిన రూ.40 కోట్ల డీల్ పై ఈడీ దర్యాప్తు చేస్తోంది.

తెలంగాణ ఓటర్లకు కీలక అలర్ట్



ఫామ్-6కు డిక్లరేషన్ తప్పనిసరి

92 లక్షల మందికి నోటీసులు

65 లక్షల మంది స్పందన

54 లక్షల ఓట్లు తుది జాబితాలో

ఇంటివద్దకే బీఎల్‌వోల సేవలు

నవంబర్ 5తో నోటీసుల ప్రక్రియ పూర్తి

గడువు మరోసారి పెంచేది లేదన్న సీఈవో

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను విడుదల చేసేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఉద్యోగ, పెన్షనర్ వర్గాలకు ఊరట లభించనుంది. డీఏల అమలుతో రాష్ట్ర ఖజానాపై ఏటా సుమారు రూ.2,500 కోట్ల అదనపు భారం పడుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. డీఏలకు సంబంధించిన బకాయిలను విడతల వారీగా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండు విడతలను విడుదల చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

మిగతాది 2 లో..

- ఉద్యోగులు, పెన్షనర్లకు డీఏ ఊరట
- రెండు డీఏలకు కేబినెట్ ఓకే
- డీఏ బకాయిలు విడతల వారీగా
- ఖజానాపై రూ.2,500 కోట్ల భారం
- కరువుపై కేబినెట్ కీలక చర్చ
- 235 మండలాల్లో వర్షాభావం
- కరువుపై అఖిలపక్ష భేటీ
- కేంద్ర సాయం కోసం ఢిల్లీకి
- ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

“ఇక బండి సీజ్”

పెండింగ్ చలాన్లపై సుప్రీం సీరియస్

ర్యాండమ్ చెకింగ్స్‌తో వేట

ఆన్‌లైన్ సేవలపై బ్రేక్

ఆర్‌సీ, ఫిట్‌నెస్ రెన్యూవల్ బంద్

ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్‌కూ నో

పొల్యూషన్ సర్టిఫికేట్ కూడా బంద్

పదేపదే ఉల్లంఘిస్తే లైసెన్స్ సస్పెండ్



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించినప్పుడు పడే చలాన్లను చూసీచూడనట్లు వదిలేస్తున్నారా? ‘ఏముందిలే.. తర్వాత చూసుకుందాం’ అని నిర్లక్ష్యం చేస్తున్నారా? అయితే ఈ వార్త మీకోసమే. ఇకపై ట్రాఫిక్ చలాన్లు కట్టకుండా అలాగే వదిలేస్తే బండి జప్తు అవ్వడమే కాకుండా, పెండింగ్ ఫైన్లు ఉన్న వాహనాలకు సంబంధించి దాదాపు అన్ని రకాల ఆన్‌లైన్ సేవలను నిలిపివేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు అత్యంత తీవ్రంగా పరిగణిస్తూ, పెండింగ్ ఈ-చలాన్లు ఉన్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది.

ఎస్ఐఆర్ తర్వాత కొత్త డ్రైవ్

యువ ఓటర్ల నమోదుపై ఫోకస్

పాత జాబితాలతో పోలిక

పేర్లు లేనివారికి ఫామ్-6

ఇంటింటికీ వెళ్లనున్న బీఎల్‌వోలు

వారానికి 20-25 మంది గుర్తింపు

బూత్ లెవల్ క్యాంపులకు ఆదేశం

విద్యాసంస్థలతో విస్తృత ప్రచారం



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): దేశవ్యాప్తంగా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ పూర్తయిన రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. ఓటర్ల జాబితాలో చోటు దక్కని వారు, తొలిసారి ఓటు హక్కు పొందే యువతను గుర్తించి నమోదు చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని సూచించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. సెప్టెంబర్ 29న జారీ చేసిన లేఖ, అక్టోబర్ 1న అన్ని రాష్ట్రాల సీఈఓ లతో నిర్వహించిన సమావేశానికి కొనసాగింపుగా ఈ ఆదేశాలు వెలువడ్డాయి.

2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 03-10-2026

“ఇక బండి సీజ్”

మొదటి పేజీ తరువాయి


కేవలం చలాన్లు విధిస్తే సరిపోదని, వాటిని వసూలు చేయడంలో స్పష్టమైన చర్యలు ఉండాలని జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ కె.వి. విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా జారీ అవుతున్న చలాన్లలో దాదాపు 47 శాతం వరకు పెండింగ్‌లోనే ఉండటంపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. అధికారులు ఇకపై అకస్మాత్తుగా రోడ్లపై తనిఖీలు (ర్యాండమ్ చెక్స్) చేసి, పెండింగ్ చలాన్లు ఉన్నట్లు తేలితే ఆ వాహనాలను వెంటనే సీజ్ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

ఇక, చలాన్లు చెల్లించకపోతే ఎదురయ్యే చిక్కులు మామూలుగా లేవు. బాకీ బకాయిలు తీర్చేవరకు సదరు వాహనాలకు సంబంధించిన పలు ఆన్‌లైన్ సేవలను పూర్తిగా నిలిపివేస్తారు. వాహనం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ రెన్యూవల్ చేయడం కుదరదు, నకిలీ ఆర్‌సీ ఇవ్వరు, అలాగే యజమాని అడ్రస్ మార్చాలన్నా కుదరదు. ఫిట్‌నెస్ సర్టిఫికేట్ నిరాకరించడమే కాకుండా, పరివాహన్ పోర్టల్‌లో ఆ వాహనాన్ని బ్లాక్‌లిస్ట్‌లో పెడతారు. ఇక వాహనాన్ని వేరొకరికి అమ్మాలన్నా లేదా వేరే పేరు మీదకు మార్చాలన్నా (ఓనర్ షిప్ ట్రాన్స్‌ఫర్) కుదరదు. అన్నింటికంటే ముఖ్యంగా, పెండింగ్ చలాన్లు ఉన్న బండ్లకు పొల్యూషన్ సర్టిఫికేట్ కూడా ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశించింది.

ఒక్కసారి కాకుండా పదే పదే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే డ్రైవర్లపైనా కఠిన చర్యలకు కోర్టు పిలుపునిచ్చింది. పలుమార్లు నియమాలు ఉల్లంఘించిన వారి డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్‌ను నిలిపివేయడంతో పాటు, ప్రస్తుతం చెల్లుబాటులో ఉన్న లైసెన్సులను కూడా సస్పెండ్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ-చలాన్లు జారీ చేయడమే తప్ప, పెండింగ్ సొమ్మును వసూలు చేయడంలో ఘోరంగా విఫలమవుతున్నాయని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ-చలాన్ల రూపంలో ఏకంగా రూ. 49,194 కోట్లు వసూలు కావాల్సి ఉంది. అందులో ఇప్పటివరకు కేవలం రూ. 26,175 కోట్లు మాత్రమే వసూలైంది, మిగతా భారీ సొమ్ము ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయింది. కేవలం కాగితాల మీద చలాన్లు రాయడం కాకుండా, క్షేత్రస్థాయిలో కఠినంగా వ్యవహరించి వసూలు చేయాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించింది. మోటారు వాహనాల చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి 2012లో దాఖలైన ఈ పిటిషన్‌పై దాదాపు 14 ఏళ్లుగా విచారణ జరుగుతోంది. ఇన్ని సంవత్సరాలుగా తాము ఎన్నో ఆదేశాలు ఇస్తున్నా, అవి కేవలం కాగితాలకే పరిమితమైతే సహించేది లేదని, అధికారులు ఇకనైనా మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీంకోర్టు తీవ్రంగా హెచ్చరించింది. కాబట్టి రోడ్డుపైకి వెళ్లేటప్పుడు నిబంధనలు పాటించడంతో పాటు, మీ వాహనంపై ఏవైనా పెండింగ్ చలాన్లు ఉంటే వెంటనే క్లియర్ చేసుకోవడం ఎంతైనా మంచిది.

ఎస్ఐఆర్ తర్వాత కొత్త డ్రైవ్

మొదటి పేజీ తరువాయి



భారత నిర్వచన్‌ఆయోగ్ Election Commission of India

By e-mail/Speed Post

23/2025/ERS/Vol-4) Dated: 1st October, 2026

To,
The Chief Electoral Officers of,
All States/UTs

Sub: Special drive in States/UTs after completion of Special Intensive Revision (SIR) – reg.

Madam/Sir,

In continuation to the letter of even number dated 28.9.2026 and meeting held with all CEOs on 01.10.2026, I am directed to state that the Commission has instructed to undertake a special drive for enrolment of left-out and first time/young electors.

2. As you are aware, under the process of Special Intensive Revision, in the enumeration phase, a list of Absent, Shifted, Dead and Duplicate (ASDD) voters was prepared by each Booth Level Officer (BLO), with the probable reason for non-inclusion of their names. This list was displayed at notice board of respective Panchayat Bhawans/Urban Local bodies and offices of the BDOs/Panchayat officers/ULB officers, shared with the BLAs and with the political parties and also uploaded on the CEO website. Thereafter, the draft was published and shared with the political parties and also uploaded on the CEO website. The final electoral roll was published after decision on the claims and objections by the EROs and includes the list of electors that were added or deleted after the draft publication. As compared to the pre-SIR Electoral roll, the electoral roll after final publication incorporates deletions during enumeration phase and additions and deletions after the draft roll publication.

3. Voter enrolment is a continuous process and any person not yet enrolled in the electoral roll or whose name has got deleted can apply for enrolment at any point of time. The objective of the special drive is to identify and facilitate such electors.

4. Accordingly, the Chief Electoral Officers (CEOs), District Election Officers (DEOs), Electoral Registration Officers (EROs) are directed to ensure the following:

i. BLOs shall compare the current electoral roll with the pre-SIR electoral roll and identify such electors whose names were there in the pre-SIR roll but who are not included in the current electoral roll and prepare a list of such electors.

ii. BLOs shall undertake House-to-House (H2H) visits in respect of such identified electors to ascertain their present status and facilitate enrolment through Form 6, wherever the person is found to be eligible. The BLOs may cover at least 20-25 electors in a week so as to complete this exercise within a period of about one month. They shall also indicate the present status of each such elector in the list prepared by them. The electors for whom Form 6 has been filled up will also be indicated.

iii. BLOs will also ensure filling up of Form 6 for enrolment of any left out/first time/young electors during their house to house visits.

iv. BLOs will share this list with the BLAs of the recognized political parties.

v. BLOs will share the list with the ERO alongwith the filled in application forms in Form 6 and their field verification report. ERO is the competent authority to act as deemed fit on these cases as per the provisions under The Representation of the People Act, 1950 and Registration of Electors Rules 1960.

vi. At the end of this exercise, the booth wise lists prepared as above will also be shared by the EROs with the representatives of the political parties giving them a further opportunity to enable enrolment of any left-out electors.

vii. Besides the above, Booth Level Camps shall be organised to facilitate submission of applications for enrolment. Special camps may also be organised for enrolment of people living in night shelters, labour colonies as well as for homeless and marginalised person.

5. CEOs, DEOs and EROs will undertake appropriate awareness and mobilisation activities through educational institutions, local-level outreach, SVEEP activities, regular press briefings and other suitable platforms to ensure that every eligible citizen is made aware of the opportunity to get enrolled.

6. The progress and regular review of the drive may be closely monitored at the level of CEO, DEO and ERO.

7. The CEOs are directed to issue necessary instructions to all concerned DEOs, EROs and BLOs for effective implementation of the above directions and to ensure that the special drive reaches all eligible citizens.

Yours faithfully,

(SANDEEP KUMAR)
UNDER SECRETARY

ఎస్ఐఆర్‌కు ముందు జాబితాలో పోల్చి పరిశీలన:

ఓటరు నమోదు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అర్హత కలిగిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశమని ఈసీ పేర్కొంది. ఇందులో భాగంగా బీఎల్?వోలు ప్రస్తుత ఓటర్ల జాబితాను సర్ కి పూర్వం ఉన్న ఓటర్ల జాబితాతో పోల్చి చూసి, పాత జాబితాలో పేర్లు ఉండి ఎస్ఐఆర్ తర్వాత పేర్లు లేని ఓటర్లను గుర్తించనున్నారు. ఇందులో అర్హులైన వారు ఓటర్ గా నమోదు కాకుండా కనిపిస్తే ఫారమ్-6 ద్వారా కొత్తగా ఓటు నమోదు ప్రక్రియను చేపట్టనున్నారు. ఈ ప్రక్రియను దాదాపు ఒక నెల వ్యవధిలో పూర్తి చేయడానికి ప్రతి వారం కనీసం 20-25 మంది ఓటర్లను ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించేలా ఆదేశించింది. ఇంటింటికీ వెళ్లే సమయంలో జాబితాలో పేర్లు లేనివారు / మొదటిసారి ఓటు హక్కు పొందేవారు / యువ ఓటర్ల నమోదు కోసం ఫారమ్-6 పూర్తి చేసేలా బీఎల్‌వోలు చర్యలు తీసుకోనున్నారు.

బూత్ లెవల్ క్యాంపులు:

దరఖాస్తుల సమర్పణను సులభతరం చేయడానికి ‘బూత్ లెవెల్ క్యాంపులు’ ఏర్పాటు చేయాలని ఈసీ ఆదేశించింది. పగటి పూట పనులకు వెళ్లే కార్మికులు, నిరాశ్రయ వర్గాల కోసం ప్రత్యేక బూత్ లెవల్?లో ప్రత్యేక క్యాంపులు సైతం నిర్వహించాలని ఆదేశించింది. ప్రత్యేక డ్రైవ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలు, స్థానిక స్థాయి కార్యక్రమాలు, మీడియా సమావేశాలు, ఇతర ప్రచార వేదికలను వినియోగించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్‌ోలను సూచించింది. ఈ ప్రత్యేక డ్రైవ్ పురోగతిని అధికారులు నిరంతరం పర్యవేక్షించి సమీక్షించాలని ఆదేశించింది

‘ఆంధ్రా బిడ్డగా భావించండి’!

మొదటి పేజీ తరువాయి

ప్రధాని మోదీ నాయకత్వంలో ఆంధ్ర భూమి.. సువర్ణ భూమిగా మారుతోందన్నారు.



‘గౌరవనీయులైన చంద్రబాబు గారు.. ఇవాళ మిమ్మల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి. అందమైన మీ రాష్ట్రానికి ఏం చేయగలనో చెప్పండి’ అని అనంత్ అంబానీ వ్యాఖ్యానించారు. నన్ను ఆంధ్రా బిడ్డగా భావించండి అంటూ అనంత్ అంబానీ తెలుగులో మాట్లాడటం అందర్నీ ఆకట్టుకుంది. అనంత్ తెలుగులో మాట్లాడటంతో.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తోపాటు వేదికపై ఉన్న ఇతర నేతలు సరదాగా నవ్వుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యం కోసం దేశంలోని యువత మొత్తం సంకల్పంతో పని చేస్తోందన్నారు.

ఇవాళ మనం కేవలం శంకుస్థాపన చేయడం లేదు.. గ్రామీణ పరిశ్రమలకు, ఆర్థికంగా బలోపేతమయ్యే గ్రామాలకు, సుస్థిరమైన భారతావనికి, మన సోదర సోదరీమణుల భవితకు పునాది వేస్తున్నాం అని అనంత్ అంబానీ వ్యాఖ్యానించారు. తన ప్రసంగంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడితోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనంత్ అంబానీ ప్రశంసలు గుప్పించారు.

1919లో మదనపల్లెలోనే గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయగీతం జనగణమనను బెంగాలీ నుంచి ఇంగ్లిష్‌లోకి అనువదించిన విషయాన్ని అనంత్ అంబానీ గుర్తు చేశారు.

రైతుల ఆదాయాన్ని టెక్నాలజీతో మెరుగుపర్చాలని చంద్రబాబు భావిస్తున్నారని.. ఇదే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రధాన లక్ష్యమని అనంత్ అంబానీ తెలిపారు. ఈ స్కూల్‌లో చదివే పిల్లలు రైతుల సమస్యకు పరిష్కారం చూపుతారని ఆశిస్తున్నట్లు అనంత్ తెలిపారు. రాష్ట్రంలో లక్ష కోట్లతో కంప్రెస్ బయోగ్యాస్ ప్లాంట్‌ను రిలయన్స్ ఏర్పాటు చేస్తోందని అనంత్ అంబానీ తెలిపారు. రైతులు ఆదాయాన్ని పెంచాలనే తన తాత ధీరుబాయ్ అంబానీ కలలను సాకారం చేయడానికి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ ఊతం ఇస్తుందన్నారు.

అనంత్ అంబానీ మాటలకు స్పందనగా.. సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ‘అనంత్ అంబానీ.. పారిశ్రామికవేత్త మాత్రమే కాదు, పర్యావరణ పరిరక్షకుడు కూడా. 2035 నాటికి రిలయన్స్‌ను నెట్‌జీరో కార్బన్ సంస్థగా మార్చే దిశగా ముందుకు వెళ్తున్నారు..తిరుమల శ్రీవారిపై ప్రేమతో ఉచితంగా ఎలక్ట్రికల్ బస్సులు అందించారు. జంతువులకు కూడా సేవ చేసే వ్యక్తి మన అనంత్ అంబానీ, మన తెలుగు ముద్దుబిడ్డ’ అంటూ కొనియాడారు.

ఏపీలో కరువు అలర్ట్!

మొదటి పేజీ తరువాయి

రెవెన్యూ, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి (ఎఫ్ఏసీ) జి. సాయిప్రసాద్ ఈ మేరకు గెజిట్ ఉత్తర్వులను విడుదల చేశారు.

రాయలసీమ జిల్లాలతో పాటు ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, ఉత్తరాంధ్రలోని విజయనగరం, అనకాపల్లి జిల్లాలో కరువు తీవ్రత అత్యధికంగా ఉంది. సాధారణంగా కరువు నిర్వహణ మార్గదర్శకాల ప్రకారం ఖరీఫ్ కరువును అక్టోబర్ 31 నాటికి ప్రకటించాల్సి ఉన్నప్పటికీ.. జూన్ నుంచి ఆగస్టు వరకు ఏకంగా 53.4 శాతం వర్షపాత లోటు నమోదు కావడం, ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండడంతో కరువు నిర్ధారణ కమిటీ సిఫారసుల మేరకు ప్రభుత్వం ముందస్తుగానే ఈ ప్రకటన చేసింది. వర్షపాత వ్యత్యాసం, డ్రైస్పెల్స్ (వర్షం లేని రోజుల వ్యవధి), పంట విస్తీర్ణం, నేలలో తేమ లభ్యత, జలాశయాల నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి వంటి శాస్త్రీయ సూచికల ఆధారంగా మూడు దశల్లో క్షేత్రస్థాయి పరిశీలన జరిపి ఈ మండలాలను ఖరారు చేశారు.

కలెక్టర్ల ప్రతిపాదనలపై సెప్టెంబర్ 30న వర్చువల్‌గా సమీక్షించిన అనంతరం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, తూర్పు గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని మండలాలకు కరువు జాబితాలో చోటు కల్పించారు. కరువు మండలాలపై నిర్దిష్ట ప్రాంతాల సమగ్ర వివరాలతో వెంటనే జిల్లా గెజిట్లను ప్రచురించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. దీనిద్వారా రైతులకు పంట నష్టపరిహారం, పంట రుణాల రీషెడ్యూల్, బీమా క్లెయిమ్‌లు అందేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పనుల పెంపు, తాగునీరు, పశుగ్రాసం సరఫరా వంటి అత్యవసర సహాయక చర్యలను వేగవంతం చేయాలని యంత్రాంగాన్ని ఆదేశించారు.

అవినాశ్ రెడ్డికి ఈడీ నోటీసులు!

మొదటి పేజీ తరువాయి

వివేకా హత్య కేసులో అవినాశ్ రెడ్డి పేరు ఏ-7గా ఉండగా, అవినాశ్ రెడ్డి తండ్రి వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ఏ-8గా ఉంది. దీంతో త్వరలో భాస్కర్ రెడ్డిని సైతం విచారించే అవకాశాలు ఉన్నాయి.

ఇదే కేసులో ఈడీ అధికారులు ఇప్పటి వరకు నలుగురిని విచారించారు. కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరితో పాటు నిందితులు ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్, ఉమాశంకర్ రెడ్డిని విచారించారు. వీరిని ఈడీ పలు అంశాలపై ప్రశ్నించగా ఇప్పుడు అవినాశ్ రెడ్డికి నోటీసులు ఇవ్వడం ఆసక్తికరంగా మారింది. విచారణలో అవినాశ్ రెడ్డి ఏం చెబుతారు? తరవాత ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయి అనేదిపై ఉత్కంఠ నెలకొంది.

కేఎల్ యూనివర్సిటీలో భారీ అగ్నిప్రమాదం!



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం వడ్డేశ్వరం లోని ప్రముఖ కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో గురువారం రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. వర్సిటీ ప్రాంగణంలోని భవనం ఐదో అంతస్తులో ఉన్న సెంట్రల్ లైబ్రరీ లో రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. క్షణాల్లోనే మంటలు లైబ్రరీ అంతటా వేగంగా వ్యాపించడంతో లోపల ఉన్న వేలాది పుస్తకాలు, ఫర్నిచర్ అగ్నికి ఆహుతయ్యాయి. ప్రాథమిక సమాచారం ప్రకారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడమే ఈ భారీ అగ్నిప్రమాదానికి ప్రధాన కారణంగా అధికారులు భావిస్తున్నారు. కిటికీల గుండా దట్టమైన పొగ, అగ్నికీలలు పెద్ద ఎత్తున బయటకు రావడంతో క్యాంపస్‌లో కాసేపు తీవ్ర గందరగోళం, ఆందోళన నెలకొంది.

అయితే ప్రమాదం జరిగిన రాత్రి సమయంలో లైబ్రరీలో విద్యార్థులు కానీ, సిబ్బంది కానీ ఎవరూ లేకపోవడంతో పెను ప్రాణనష్టం తప్పిందని వర్సిటీ వర్గాలు ఊపిరి పీల్చుకున్నాయి. భవనంలో మంటలు చెలరేగిన వెంటనే అప్రమత్తమైన విశ్వవిద్యాలయ యాజమాన్యం తక్షణమే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ ఇంజన్లు, సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు తెలుస్తుండగా, అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి నష్ట తీవ్రత మరియు ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై సమగ్ర విచారణ చేపట్టారు. కాగా ఈ ప్రమాదానికి గల కారణాలు, పూర్తి వివరాలపై స్పష్టత రావాలంటే అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

విమాన ఘటనపై పైలట్ స్పందన



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): ఫ్లై దుబాయ్ ఘటనపై మొదటిసారి పైలట్ స్మిత్ మచ్చర్ స్పందించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్మిత్ మచ్చర్‌ను ప్రధాని మోడీ ఫోన్‌లో పరామర్శించారు. ఈ సందర్భంగా మచ్చర్ భావోద్వేగానికి లోనయ్యారు. ఇది తనకు చాలా ప్రత్యేకమైన క్షణం అని అన్నారు. మీరే నాకు ఆదర్శనం అంటూ మోడీతో చెప్పారు. మీరు నన్ను ఇలా స్వయంగా పలకరించి ధైర్యాన్ని ఇవ్వడం జీవితంలో మర్చిపోలేనని ఎమోషనల్ అయ్యారు. తనను ఇలా ప్రోత్సహిస్తున్నందుకు చాలా గర్వంగా ఉందని అన్నారు. తనపై దాడి చేసిన సమయంలో తీవ్రంగా గాయపడ్డానని, కానీ లేచి నిలబడి ధైర్యం చెప్పుకున్నానని తెలిపారు.

ఆ క్షణంలో తాను ప్రాణాల కోసం పోరాడుతున్నానని దాడి తరవాత కింద పడిపోయానని చెప్పారు. కానీ పైకి లేవకపోతే చనిపోతానని అర్థమైందని ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏళ్లుగా కెప్టెన్ గా సేవలు అందిస్తున్నానని, ఆ భగవంతుడే తనను కాపాడాడని చెప్పారు. ప్రమాద సమయంలో హనుమాన్ చాలిసా చదివానని, ఒక్కసారిగా విమానం కిందకు వెళ్లడాన్ని గుర్తించానని చె ప్పారు. ప్రయాణికులు అంతా చనిపోతారని భయపడ్డానని, కత్తిపోట్లతోనే అతి కష్టం మీద కాక్ పీట్ తెరిచానని అన్నారు. ప్యాసింజర్లు వచ్చి ఫ్లైట్ అందుపులోకి తీసుకున్నారని తెలిపారు. ఆపదలో ఉన్నప్పుడు హనుమాన్ చాలిసా చదవడం అలవాటని, దాడి సమయంలో కూడా తాను అదే స్మరిస్తూ పోరాడానని అన్నారు.

బస్సు కండక్టర్‌గా సీఎం విజయ్



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): తమిళనాడు సీఎం విజయ్ బస్సులో టికెట్ కండక్టర్‌గా మారారు. స్వయంగా ఆయనే బస్సు ఎక్కి ప్రయాణికులకు టికెట్లు ఇచ్చారు. విజయ్ అధికారంలోకి వచ్చిన తరవాత మహిళలకు ఫ్రీబస్ ప్రయాణం పథకం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పథకం ద్వారా సుమారు 84 లక్షల మంది ప్రయోజనం పొందుతుండగా సేవలను మరింత విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది వరకు ఆర్డినరీ బస్సులకే పథకాన్ని పరిమితం చేయగా ఇకనుండి డీలక్స్, ఎక్స్ ప్రెస్ కేటగిరీ సేవలను సైతం వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే పథకాన్ని విస్తరించిన సందర్భంగా విజయ్ బస్సు ఎక్కి మహిళలకు ఫ్రీ టికెట్లు ఇచ్చారు.

మహిళ ప్రయాణికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగితెలసుకున్నారు. విజయ్ బస్సులోకి రావడంతో కొందరు కాలేజీ విద్యార్థినులు ఆయనకు ప్రేమతో చాక్లెట్లు ఇచ్చారు. వాటిని విజయ్ తన జేబులో దాచుకున్నారు. మహిళల ఆర్థిక భారం తగ్గించి, ప్రజా రవాణాను మరింత వినియోగంలోకి తీసుకువచ్చేందుకే ఉచిత బస్ ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నట్టు విజయ్ ఈ సందర్భంగా చెప్పారు. పథకం విస్తరణతో మరిన్ని ప్రాంతాల్లో మహిళలకు ప్రయోజనం అందుతుందని తెలిపారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి



ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు ఈ నిర్ణయం వర్తించనుంది. ఇప్పటికే ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో రెండు డీఏల విడుదలపై హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా కేబినెట్ ఆమోదంతో ఈ నిర్ణయానికి అధికారికంగా ముందడుగు పడింది. డీఏ బకాయిలన్నింటినీ ఒకేసారి కాకుండా విడతల వారీగా చెల్లించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. మరోవైపు.. ఉద్యోగుల పెండింగ్ సమస్యలు, పీఆర్‌సీ వంటి అంశాలపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.

కేబినెట్ సమావేశంలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ ఏడాది తెలంగాణలో నైరుతి రుతుపవనాల సీజన్ సాధారణం కంటే సుమారు 17 శాతం తక్కువ వర్షపాతంతో ముగిసినట్లు ప్రభుత్వం తెలిపింది. దాదాపు 235 మండలాల్లో తీవ్ర వర్షాభావం, కరవు తరహా పరిస్థితులు నెలకొన్నట్లు కేబినెట్‌లో చర్చ జరిగింది. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో ఏర్పడిన వర్షపాతం లోటుపై కేబినెట్ సబ్‌కమిటీ చర్చించి తక్షణ ఉపశమన చర్యలపై నివేదిక సిద్ధం చేయనుంది. రైతు సంఘాలు, వాతావరణ నిపుణులతోనూ సంప్రదింపులు జరపాలని నిర్ణయించారు.

అలాగే కరువు పరిస్థితులపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రానికి అవసరమైన సహాయాన్ని అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడంతో పాటు.. తెలంగాణ పరిస్థితిని వివరించేందుకు త్వరలో మంత్రుల బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు ప్రారంభించనుంది. రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది.

లడఖ్‌పై కేంద్రం కీలక నిర్ణయం!



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): కేంద్రపాలిత ప్రాంతమైన లడఖ్‌లోని 28 కీలక ప్రదేశాలు, భౌగోళిక విశేషాలను ప్రామాణిక పేర్లతో భారత అధికారిక పటంలో నమోదు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోంశాఖ సమన్వయంతో, లడఖ్ కేంద్రపాలిత ప్రాంత అధికార యంత్రాంగంతో విస్తృతంగా సంప్రదింపులు జరిపిన అనంతరం సర్వే ఆఫ్ ఇండియా అధికారిక మ్యాప్‌లో ఈ 28 ప్రాంతాలను అధికారిక పేర్లతో పొందుపరిచినట్లు హోంశాఖ శుక్రవారం వెల్లడించింది. సరిహద్దు వ్యూహాత్మక ప్రాంతాలు, పర్వత కనుమలు, నివాస ప్రాంతాలు మరియు భౌగోళిక విశేషాలను కచ్చితమైన వివరాలతో జాతీయ మ్యాప్‌లో ప్రామాణీకరించడం ద్వారా పాలనాపరమైన స్పష్టత తీసుకురావడమే ఈ చర్య ముఖ్య ఉద్దేశం.

సర్వే ఆఫ్ ఇండియా మ్యాప్‌లలో ఈ ప్రదేశాలను అధికారికంగా గుర్తించడం వల్ల దేశవ్యాప్తంగా ప్రజల్లో, రక్షణ వర్గాల్లో మరియు పర్యాటకుల్లో సరైన అవగాహన పెంపొందుతుందని హోంశాఖ పేర్కొంది. గతంలో స్థానికంగా వివిధ పేర్లతో పిలవబడుతూ నెలకొన్న గందరగోళానికి తెరదించుతూ, ప్రతి ప్రాంతానికి కచ్చితమైన ప్రామాణిక గుర్తింపును అందించడానికి ఈ నిర్ణయం ఎంతో దోహదపడుతుందని అధికారులు తెలిపారు. సరిహద్దు ప్రాంతాల్లో సమర్థవంతమైన పాలన, విపత్తు నిర్వహణ ప్రణాళికలు, భౌగోళిక సమగ్రతను పరిరక్షించడంలో సర్వే ఆఫ్ ఇండియా రూపొందించిన ఈ నూతన మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత కీలక మైలురాయిగా నిలవనుందని కేంద్ర హోంశాఖ స్పష్టం చేసింది.

కళ్యాణ లక్ష్మిపై హరీశ్ రావు ఫైర్!



న్యూస్ డెస్క్, 02 అక్టోబర్ (ఇది కద నిజం): తెలంగాణలో పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థికంగా కొండంత అండగా నిలిచిన ‘కళ్యాణ లక్ష్మి’ పథకం ప్రారంభమై నేటితో 12 ఏళ్ల పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. బాల్య వివాహాలను అరికట్టి, సామాజిక సంస్కరణకు బాటలు వేసిన ఈ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నీరుగార్చుతోందని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. కళ్యాణ లక్ష్మీ పథకం.. సామాజిక సంస్కరణ పథం అని లక్షలాది ఆడబిడ్డల జీవితాల్లో వెలుగులు నింపి.. వారిని ‘కళ్యాణలక్ష్ములు’గా తీర్చిదిద్దిన అద్భుత పథకం అన్నారు. 2002 మార్చిలో ములుగు మండలం గుత్తూరు తండాలో ఒక తండ్రి కన్నీటి వేదనను చూసి కేసీఆర్ మదిలో పుట్టిన ఆలోచన ఈ మహోన్నత పథకానికి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిర్లక్ష్యం చుట్టుముట్టిందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా హరీశ్ రావు ఓ పోస్టు చేశారు.

పెళ్లై పిల్లలు పుట్టినా ఎదురుచూపులే:

అధికారంలోకి రాగానే 2014 అక్టోబర్ 2న రూ.51,000 ఆర్థిక సాయం అందించేలా కేసీఆర్ ఈ పథకం ప్రారంభిస్తే 2018లో రూ.1,00,116కు పెంచారని తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలనలో 13,15,297 మంది ఆడబిడ్డలకు రూ.11,560 కోట్లకు పైగా ఆర్థిక సాయం అందించినట్లు గుర్తు చేశారు. పేదింటి ఆడబిడ్డకు మేనమామలా అండగా నిలిచిన కేసీఆర్.. కళ్యాణ లక్ష్మీ ద్వారా ఒక పథకాన్ని మాత్రమే అమలు చేయలేదని బాల్య వివాహాల నిర్మూలనకు బలమైన పునాది వేశారన్నారు. పేద కుటుంబాల్లో ఆడబిడ్డ పెళ్లి భారాన్ని తగ్గించి ఒక సామాజిక సంస్కరణకు నాంది పలికారన్నారు. అలాంటి పథకం ఇప్పుటు కాంగ్రెస్ పాలనలో పెళ్లిళ్లు అయిపోయి.. పిల్లలు పుట్టినా.. కళ్యాణ లక్ష్మీ డబ్బుల కోసం పేద కుటుంబాలు ఎదురుచూస్తున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. దీ=నా ప్రభుత్వ హయాంలో ఏడాదికి రూ. 2500 కోట్లు ఈ పథకం కోసం ఖర్చు చేస్తే, ఇప్పుడు అందులో సగం కూడా ఖర్చు చేయని పరిస్థితి ఏర్పడిందన్నారు.

4 నెలల్లో విజయ్ అమలు మీరు మూడేళ్లైనా..

కేసీఆర్ మీద కక్షతో ఇప్పటికే కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్ వంటి పథకాలను నిలిపివేశారని అదే కోవలో కళ

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 03-10-2026

ఓటు హక్కు పరిరక్షణకు
వామపక్షాల పోరుబాట

- సర్‌కు వ్యతిరేకంగా కుక్కునూరులో ఆందోళన



ఇది కద నిజం, కుక్కునూరు: ఓటర్ల జాబితా సవరణ కోసం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కుక్కునూరు మండలంలో వామపక్షాల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు నిరసన చేపట్టిన నాయకులు, అనంతరం మహాత్మా గాంధీ చిత్రపటానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సర్ ప్రక్రియ ద్వారా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగించే అవకాశం ఉందని ఆరోపించారు. ఈ ప్రక్రియను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, కురాకుల బాబురావు, సోడే నాగేష్, ఎకో సోమరాజు, మడకం ఉంగ, సోడే మారయ్య, సతీష్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రంశెట్టి నాగేంద్రరావు, మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్, ఎస్కే వలీపాషా, మేడిపల్లి బాబు, రమేష్, పొట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి అండగా
ఎన్టీఆర్ భరోసా పింఛన్



ఇది కద నిజం, కుక్కునూరు: కుటుంబ పెద్దను కోల్పోయి విషాదంలో ఉన్న ఓ కుటుంబానికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ అండగా నిలిచింది. మండలంలోని కొండపల్లి గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్ మూడు నెలల క్రితం మృతి చెందారు. అయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో షేక్ హుస్సేన్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కుటుంబ సభ్యులతో కలిసి అధికారులకు సంబంధిత పత్రాలను సమర్పించారు. దీంతో హుస్సేన్ కు మంజూరైన పింఛన్ మొత్తాన్ని ఆయన భార్య ఉషాన్ బీకి శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి తెలుగుదేశం పార్టీ యువ నాయకులు గుర్రం ఉదయ్, బాసిసేని రాంబాబు, వింజరం పంచాయతీ డిజిటల్ ఆపరేటర్ ఘంటసాల మహేష్, శ్రీధర్ల అంజి, కనుకు రామకృష్ణ, కుమ్మరపల్లి చంటి, గడిదేసి రాము, కూరకుల గోపి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుల వారసుల ఆధ్వర్యంలో నివాళులు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా : కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాల వారసులు నీలకంటి సంతోష్ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శేఖర్, ఉపసర్పంచ్ అవేజు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు, చేనేత సహకార సంఘం సభ్యులు, గాంధీ అభిమానులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినుల నీటి కష్టాలకు
విముక్తి.. బోరు ఏర్పాటు



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న నీటి సమస్యకు పరిష్కారం లభించింది. పాఠశాలలో నీటి కొరతతో విద్యార్థినులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన స్థానిక సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ చొరవ తీసుకుని బోరు ఏర్పాటు చేయించారు. బోరు ఏర్పాటు పూర్తవడంతో పాఠశాలలో నీటి సమస్యకు పరిష్కారం లభించి విద్యార్థినులకు ఊరట కలిగింది.

విద్యార్థినుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సమస్యను పరిష్కరించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హామీలు చాలించండి.. వేతనాలు పెంచండి!

- సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ డిమాండ్

- గాంధీ చిత్రపటాలకు వినతిపత్రాలు అందజేసిన అంగన్వాడీలు



ఇది కద నిజం, కుక్కునూరు: అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం కుక్కునూరు మండలంలోని పెదరాయిగూడెం, అమరవరం, దామరచర్ల గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు ఆందోళన నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని గాంధీ విగ్రహాలకు అంగన్వాడీల సమస్యలతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా యర్నం సాయికిరణ్ మాట్లాడుతూ.. 2019 నుంచి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్ల వేతనాలు పెరగలేదని తెలిపారు. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడంతో అంగన్వాడీ సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వివిధ యాప్‌లను ప్రవేశపెట్టి అంగన్వాడీలపై పని భారం మరింత పెంచారని విమర్శించారు. వేతనాల పెంపు కోసం అనేక దఫాలుగా పోరాటాలు నిర్వహించిన నేపథ్యంలో 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ కాపీ ఇచ్చినా ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. 2026 మార్చి 2న నిర్వహించిన ఆందోళన అనంతరం మార్చి 10న ఐసీడీఎస్ మంత్రి అంగన్వాడీ యూనియన్ నాయకులతో మాట్లాడి ముఖ్యమంత్రితో చర్చించి త్వరలో వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, అయితే నేటికీ ఆ హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో అంగన్వాడీలకు కూడా వెంటనే కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు, వారి కుటుంబ సభ్యులకు వితంతు, వృద్ధాప్య పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అర్హులైన అంగన్వాడీ కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. హెల్పర్ల ప్రమోషన్ గైడ్‌లైన్స్‌కు సంబంధించిన జీఓ నెం.5ను సవరించాలని, పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. మెర్జింగ్ చేసిన మినీ వర్కర్లకు వర్కర్లతో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరారు. 1972 పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ చట్టం ప్రకారం అర్హులైన వారికి గ్రాట్యుటీ అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారుల మెనూను పెంచి ప్రీస్కూల్ ఒక్కో పిల్లవాడికి 100 గ్రాముల బియ్యం, 25 గ్రాముల కందిపప్పు, 10 గ్రాముల నూనె, కాండిమెంట్స్‌కు కనీసం రూ.5 కేటాయించాలని కోరారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించి, వేతనాల పెంపుపై ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని యర్నం సాయికిరణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ కుక్కునూరు ప్రాజెక్టు అధ్యక్షురాలు కుంజా నాగలక్ష్మి, కారం వందన, ఇంటిక మాధవి, దుర్గ, ప్రభామణి, అంగన్వాడీలు లక్ష్మీకాంత, కారం రాధ, సంధ్య, వసుంధర, ఏసుమని, వీణ, భారతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డిమల్కాపూర్ నూర్ దోబీఘాట్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

-గుడ్డిమల్కాపూర్ దోబీఘాట్ ఆక్రమణలపై రజక సంఘం ఆగ్రహం

-రజక సంఘం ఆధ్వర్యంలో ముమ్మర పోరాటానికి పిలుపు



ఇది కద నిజం ,హైదరాబాద్ :గుడ్డిమల్కాపూర్ నూర్ దోబీఘాట్ రజక సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులార్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం దోబీఘాట్ వద్ద ఆక్రమణలు విపరీతంగా జరుగుతున్నాయని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి తెలియకుండా భూబకాసురులు దోబీఘాట్ భూమిని ఆక్రమించి, రజకులను రకరకాల హింసలకు, ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. అసలు దోబీఘాట్ నామరూపాలు లేకుండా చేసి, రజకులు తమ కుల వృత్తిని స్వేచ్ఛగా చేసుకోకుండా అనేక సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. దోబీఘాట్ ప్లాట్‌ఫామ్‌పై కూడా ఆక్రమణలకు పాల్పడుతూ దోబీఘాట్ పరువు తీస్తున్నారని, కాబట్టి రజక సోదరులందరూ ఏకమై ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా, ప్రభుత్వ పరంగా పోరాడి మన హక్కులను కాపాడుకోవాలని, రజకులందరి ఐక్యత చాటి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పిలవగానే తరలివచ్చిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రతిసారీ ఇలాగే కలిసికట్టుగా పోరాడదామని కోరారు. ఈ కార్యక్రమంలో దోబీఘాట్ రజక సంఘం నాయకులు రమేష్ బాబు,అశోక్ కుమార్ పైల్వాన్, బాబు రావు, ఎన్. కిషన్, ఎన్. సత్యనారాయణ, జ్ఞానేశ్వర్ పైల్వాన్, వెంకటేష్. పి, దినేష్, రవి కుమార్, ఎన్. వెంకటేష్, బాలకృష్ణ. ఎన్, పి. విక్రమ్, గోపాల్. సి, పి. విశాల్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడి స్ఫూర్తితో
సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం

తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

బాపూజీ స్మరణలో రక్తదాన శిబిరం





ఇది కద నిజం,హైదరాబాద్ :

మహాత్ముడి స్ఫూర్తితో సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తామని తెలంగాణ రక్షణ సేన నాయకులు అన్నారు. శుక్రవారం గాంధీ 157వ జయంతి సందర్భంగా బంజారాహిల్స్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నవీన్ ఆచారి, మాసన్నగారి బాలయ్య, కోల శ్రీనివాస్, వేముల భవాని, శివారెడ్డి, మనోజా గౌడ్, హలీమా తదితరులు పాల్గొన్నారు. బాపూజీ స్మరణలో పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కూకట్ పల్లి ఓమిని హాస్పిటల్స్ బ్లడ్ సెంటర్ నిర్వాహకులు రక్తం సేకరించారు. 45 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.

స్థానిక ఎన్నికల రణరంగానికి
టీడీపీ సమాయత్తం

- ఏలూరు సమావేశానికి కుక్కునూరు, వేలేరుపాడు నాయకులు



ఇది కద నిజం, కుక్కునూరు/వేలేరుపాడు: స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం కీలక సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకురాలు, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు కోళ్ల నాగేశ్వరరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కుక్కునూరు మండల టీడీపీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వరరావు (నాగు), వేలేరుపాడు మండల టీడీపీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, పార్టీ శ్రేణులను సమాయత్తం చేయడం, నాయకులు--కార్యకర్తల మధ్య సమన్వయం, మండలాల్లో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని ఈ సందర్భంగా నాయకులకు దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. పార్టీ అధ్యక్షుల వెంట కుక్కునూరు మాజీ ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, పులి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

157వ గాంధీ జయంతి సందర్భంగా
పిట్లం సర్పంచ్ చంద్రశేఖర్ ఘన నివాళి



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ పిట్లం: మహాత్మా గాంధీ 157వ జయంతి అక్టోబర్ 2న గుజరాత్ లోని పోర్ బంధర్ గ్రామంలో జన్మించారూ సందర్భంగా పిట్లం గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ దేశానికి చేసిన సేవలను, ఆయన చూపిన సత్యం, అహింసా మార్గాలను సర్పంచ్ స్మరించుకున్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ నాయకులు, ప్రజలు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని
ముఖ్యమంత్రికి లేఖలు

పోస్ట్ కార్డు ఉద్యమానికి అనూహ్య స్పందన

భారీ సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 2 (ఇది కద నిజం) న్యూస్



తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయుడబ్ల్యుజె-హెచ్-143) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిర్వహించిన పోస్ట్ కార్డు ఉద్యమానికి రంగారెడ్డి జిల్లాలో అనూహ్య స్పందన లభించింది. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా జర్నలిస్టులకు కూడా క్యాస్ లెస్ హెల్త్ కార్డులు అమలు చేయాలనే డిమాండ్ తో యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారభించారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లి గుల్మోహర్ పార్క్ పోస్ట్ ఆఫీస్ వద్ద జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, రాష్ట్ర కార్యదర్శి ఫైళ్ల విఠల్ రెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఉప్పరి రమేష్ సాగర్, ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గంట్ల రాజిరెడ్డిలు పాల్గొని జర్నలిస్టుల సమస్యలపై ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు రాశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన జర్నలిస్టులకు స్వరాష్ట్రంలో అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్యాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. హెల్త్ కార్డుల విషయంలోనే కాకుండా ఇళ్ల స్థలాలు, అక్రిడిటేషన్ ల మంజూరిలో కూడ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల క్యాస్ లెస్ హెల్త్ కార్డుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వందలాదిమంది పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సతీష్ ముదిరాజ్, రాజు సాగర్, జే. కృష్ణ, మహేష్ కుమార్, శివ ముదిరాజ్, పరమేష్, శ్రీకాంత్, కృష్ణ, పులి అశోక్, దేవేందర్, మల్లేష్ కుమార్, కొమురయ్య, కృష్ణ, శ్రీనివాస్, సీతారాం, రవి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శనివారం 03-10-2026



సినిమా న్యూస్



'పాకెట్ నావెల్'తో కోరిక తీరింది



కోలీవుడ్ టాలెంటెడ్ బ్యూటీ మాళవిక మోహనన్ 'పాకెట్ నావెల్'చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ప్రముఖ దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీలో విజయ్ సేతుపతి సరసన మాళవిక హీరోయిన్‌గా కనిపించనుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా త్వరలోనే థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, మాళవిక ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. ఈ సినిమాతో తనకంటూ ఒక అద్భుతమైన జ్ఞాపకాన్ని మిగిల్చుకున్నానని అన్నారు. షూటింగ్ సమయంలో నెలల తరబడి ఒకే టీమ్‌తో కలిసి పనిచేయడం, ప్రతిరోజూ కలిసి గడపడం వల్ల ఆ సెట్టే తమకు రెండో ఇల్లులా మారిపోయిందని మాళవిక చెప్పుకొచ్చారు. కేవలం సినిమాలు చేయడం కంటే, ఆ సమయంలో కలిసే మనుషులే ఎంతో ముఖ్యమని తాను ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలుసుకున్నానని ఆమె ఎమోషనల్ అయ్యారు.

ఇక తన కో-స్టార్ విజయ్ సేతుపతితో స్క్రీన్ షేర్ చేసుకోవడం పట్ల ఆమె ఆనందం వ్యక్తం చేశారు. గతంలో 'పేట', 'మాస్టర్' సినిమాల్లో నటించినప్పటికీ ఇద్దరూ కలిసి నటించే సీన్స్ రాలేదని, ఈసారైనా ఆ కోరిక తీరిందని చెప్పారు. విజయ్ సేతుపతి తనకు ఎంతో సపోర్టివ్‌గా, కేరింగ్‌గా ఉన్నారని, నటనలో ఎంత సమయం పట్టినా ఎంతో ఓపికగా కంఫర్టబుల్ స్పేస్ క్రియేట్ చేశారని ఆయనపై ప్రశంసల జల్లు కురిపించారు. అలాగే దర్శకుడు త్యాగరాజన్ కుమారరాజా పనితీరుపై మాట్లాడుతూ.. ఆయనొక కూల్ డైరెక్టర్ మాత్రమే కాకుండా గొప్ప వ్యక్తి అని, ఆయనతో పనిచేయడం జీవితంలో అరుదైన అనుభవం అని పేర్కొన్నారు. 'పాకెట్ నావెల్' తనకు కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, తన హృదయానికి ఎంతో దగ్గరైన అద్భుతమైన ప్రపంచమని చెబుతూ త్వరలోనే థియేటర్లలో కలుద్దామని రాసుకొచ్చారు.



'హనుమాన్ అంశ' తెలుగు రిలీజ్!

ప్రస్తుతం దేశవ్యాప్తంగా 'హనుమాన్ అంశ' సినిమా పేరు మార్మోగుతోంది. ప్రముఖ ఆధ్యాత్మిక గురువు నీమ్ కరోలి బాబా జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని అందుకుంది. దర్శకుడు విశాల్ చతుర్వేది తెరకెక్కించిన ఈ సినిమా ఆధ్యాత్మికతను, సినిమాటిక్ అనుభూతిని ప్రేక్షకులకు అందిస్తోంది. రూ.2 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన హనుమాన్ అంశ్ ఆగస్టు 7న విడుదలై.. ప్రపంచవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. దీంతో చిన్న బడ్జెట్ సినిమాల్లో భారీ విజయాన్ని అందుకున్న చిత్రంగా హనుమాన్ అంశ్ రికార్డుల్లో నిలిచింది.


ఇప్పటికే హిందీతో పాటు పలు భాషల్లో ప్రేక్షకులను ఆకట్టుకున్న హనుమాన్ అంశ్.. ఇప్పుడు తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ హోంబలే ఫిల్మ్స్ తెలుగు వెర్షన్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానుంది. అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా తెలుగు వెర్షన్ విడుదల కానుంది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రేక్షకులు ఈ ఆధ్యాత్మిక కథను థియేటర్లలో చూసే అవకాశం దక్కనుంది. ఇప్పటికే ఇతర భాషల్లో సినిమాకు వచ్చిన స్పందన నేపథ్యంలో తెలుగు వెర్షన్‌పై కూడా ఆసక్తి నెలకొంది.

హనుమాన్ అంశ్‌కు సీక్వెల్ కూడా రాబోతున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ కథను మొత్తం మూడు భాగాలుగా రానుండగా.. రెండో భాగంగా హనుమాన్ అంశ్ 2 రూపొందనుంది. సీక్వెల్‌కు సంబంధించిన పనులు కూడా ప్రారంభించేందుకు చిత్రబృందం సిద్ధమవుతోంది. నిర్మాత అనుప్రియా నాగర్ మాట్లాడుతూ.. రెండో భాగాన్ని కూడా సాధ్యమైనంత తక్కువ బడ్జెట్‌లోనే రూపొందించాలని భావిస్తున్నట్లు తెలిపారు. కథ డిమాండ్ చేస్తే మాత్రమే బడ్జెట్‌ను పెంచుతామని, లేదంటే మొదటి భాగానికి ఉపయోగించిన స్థాయిలోనే సీక్వెల్‌ను తెరకెక్కించాలని అనుకుంటున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే భారీ వసూళ్లతో సంచలనం సృష్టిస్తున్న ఈ మూవీ.. తెలుగు వెర్షన్‌తో మరింత మంది ప్రేక్షకులకు చేరువ కానుంది.

'రణబాలి' టైలర్ డేట్ ఫిక్స్!

టాలీవుడ్ సెన్సేషనల్ స్టార్ విజయ్ దేవరకొండ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'రణబాలి'. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటిస్తుండటంతో ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. మరోవైపు విభిన్నమైన కథలను తెరకెక్కించే దర్శకుడు రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాను రూపొందిస్తుండటంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కొన్ని ప్రచార చిత్రాలు, వీడియోలను చిత్రబృందం విడుదల చేస్తూ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ముఖ్యంగా విజయ్ దేవరకొండ అభిమానులు 'రణబాలి' కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దసరా కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఇప్పుడు 'రణబాలి' థియేట్రికల్ ట్రైలర్‌కు సంబంధించిన అప్‌డేట్ ఆసక్తిని రేకెత్తిస్తోంది. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా ట్రైలర్‌ను అక్టోబర్ 8న విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ట్రైలర్ విడుదల తేదీపై మేకర్స్ నుంచి ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ అక్టోబర్ 8న ట్రైలర్ విడుదలైతే.. దసరా విడుదలకు ముందే సినిమాపై హైప్‌ను మరింత పెంచే అవకాశం ఉంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జోడీకి టాలీవుడ్‌లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. గతంలో వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమాలకు మంచి స్పందన



రావడంతో.. ఇప్పుడు 'రణబాలి'లో ఈ జంటను మరోసారి తెరపై చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


ఈ సినిమాలో వీరి పాత్రలు ఎలా ఉండబోతున్నాయి? కథలో వీరి సంబంధం ఏమిటి? విజయ్ పాత్రను దర్శకుడు రాహుల్ సంకృత్యన్ ఏ విధంగా తీర్చిదిద్దారు? అనే విషయాలు ట్రైలర్‌తో మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. 'రణబాలి'కి రాహుల్ సంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్నారు. గతంలో విభిన్నమైన కథనాలతో సినిమాలను తెరకెక్కించిన ఆయన.. ఈసారి విజయ్ దేవరకొండతో యాక్షన్ డ్రామాను రూపొందిస్తున్నారు. దీంతో దర్శకుడి టేకింగ్ ఎలా ఉండబోతుందనే అంశంపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్ సినిమాకు సంబంధించిన కథ, పాత్రలపై ఆసక్తిని పెంచింది. అయితే అసలు కథ ఏంటి? విజయ్ పాత్ర ఎలా ఉంటుంది? సినిమాలో యాక్షన్, భావోద్వేగ అంశాలు ఏ స్థాయిలో ఉంటాయి? అనే ప్రశ్నలకు ట్రైలర్ సమాధానం చెప్పే అవకాశం ఉంది.

ఆ రూమర్లు నిజమేనా?

విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో తెరకెక్కిన సినిమా 'ఆదర్శ కుటుంబం - హౌస్ నెం.47'. శ్రీనిధి శెట్టి కథానాయిక కాగా.. నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ మూవీ అక్టోబరు 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. వెంకటేష్‌తో త్రివిక్రమ్ తొలిసారి కలిసి పనిచేస్తుండటంతో.. ఈ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఏకే 47 కథకు సంబంధించి గతంలో కొన్ని ఆసక్తికరమైన రూమర్లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ రూమర్లు మరోసారి తెరపైకి వచ్చాయి.

ఆదర్శ కుటుంబం కథకు తమిళ, తెలుగు భాషల్లో సర్ప్రైజ్ హిట్‌గా నిలిచిన 'బ్లస్ట్' సినిమాతో పోలికలు ఉన్నాయంటూ గతంలో ప్రచారం జరిగింది. అంతేకాదు ఆ సినిమా కథతో పోలికలు ఉండటంతో ఏకే 47 షూటింగ్‌ను కొంతకాలం ఆపి స్క్రిప్ట్‌లో మార్పులు చేశారనే వార్తలు కూడా వచ్చాయి. అయితే ఈ ప్రచారంపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ధృవీకరణ లేదు. ఇదిలా ఉంటే.. తాజాగా మూవీ థీమ్ గురించి డైరెక్టర్ త్రివిక్రమ్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఈ పాత చర్చకు మరోసారి తెరలేపాయి. సినిమాలో 'బ్లాక్ స్వాన్' ఎఫెక్ట్ గురించి ఆయన ప్రస్తావించారు. ఊహించని వ్యక్తులు లేదా అనుకోని పరిణామాలు ఒక వ్యవస్థలోకి ప్రవేశించి.. అప్పటివరకు ఉన్న పరిస్థితులనే పూర్తిగా మార్చేయడమే బ్లాక్ స్వాన్ అని చెప్పుకొచ్చారు.

బ్లస్ట్ కథలోనూ ఓ మిడిల్ క్లాస్ కుటుంబం అనుకోకుండా ఓ బడా బిజినెస్‌మ్యాన్ ప్లాన్‌లోకి ప్రవేశించడంతో.. కథలో కీలక పరిణామాలు చోటుచేసుకుంటాయి. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ చెప్పిన బ్లాక్ స్వాన్ కాన్సెప్ట్‌కు, బ్లస్ట్ కథలోని కొన్ని అంశాలకు పోలికలు ఉన్నాయంటూ నెటిజన్లు చర్చించుకుంటున్నారు. రెండు సినిమాలకు పోలికలు ఉన్నాయా? లేదా? అన్నది పక్కనపెడితే.. ఈ చర్చ మాత్రం సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. అసలు త్రివిక్రమ్ ఎలాంటి కథను సిద్ధం చేశారు?.. బ్లాక్ స్వాన్ ఎఫెక్ట్‌ను సినిమాలో ఎలా చూపించబోతున్నారు?.. గతంలో వచ్చిన బ్లస్ట్ పోలికల రూమర్లకు ఇందులో నిజంగా ఏదైనా ఆధారం ఉందా? అనే ప్రశ్నలకు సినిమా విడుదలైన తర్వాతే స్పష్టత రానుంది.



అనిల్ రావిపూడి నెక్ట్స్ ఏంటి?




అనిల్ రావిపూడి ఓ వైపు సినిమాలు, మరో వైపు టీవీ షోస్, ఇవి చాలవన్నట్లు మూవీ ప్రమోషన్స్, ప్రీ రిలీజ్ ఈవెంట్లో సందడి చేస్తూ అందర్ని షాక్‌కు గురి చేస్తున్నాడు. ఇంత బిజీ షెడ్యూల్లోనూ నెక్ట్స్ సినిమాను డిలే చేయడం లేదు. టార్గెట్ పెట్టుకున్న సంక్రాంతికి వచ్చే విధంగానే షూట్ చేస్తున్నాడు. వెంకటేష్-కళ్యాణ్ రామ్ మల్టీస్టారర్ మూవీ జనవరి 12 విడుదల ఆల్మోస్ట్ 80-90 పర్సెంట్ షూట్ కంప్లీట్ అయ్యిందట. లైటిల్లోనే రిలీజ్ డేట్ ఫిక్స్ చేశాడు కాబట్టి.. ఎట్టి పరిస్థితుల్లో ఈ డేట్ మిస్ కానివ్వడు అనిల్.

జనవరి 12 తర్వాత అనిల్ రావిపూడి నెక్ట్స్ ప్రాజక్ట్ ఎవరితో చర్చ నడుస్తోంది. ఎంతో మంది హీరోల పేర్లు బయటకొచ్చాయి. తాజాగా మహేష్ బాబు నేమ్ తెరపైకి వస్తే.. అనిలే స్వయంగా క్లారిటీ ఇచ్చాడు. సో ఈ రూమర్ అంతటితో క్లోజ్ అయ్యింది. కానీ డైరెక్టర్ చుట్టూ కొత్త గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఇప్పటి వరకు సీనియర్ స్టార్ హీరోల్లో నాగ్‌ని తప్ప అందర్ని చుట్టేసిన అనిల్ రావిపూడి.. నెక్ట్స్ అతడ్ని కూడా కవర్ చేయబోతున్నాడని టాక్. కాకపోతే చిరంజీవిని కూడా మిక్స్ చేసి మరో మల్టీస్టారర్ సిద్ధం చేస్తున్నాడని ఓ ఇంట్రస్టింగ్ రూమర్ సర్క్యులేట్ అవుతోంది.

మెగాస్టార్ చిరంజీవి- కింగ్ నాగార్జున కొలబరేషన్ గాసిప్ కంటే మరో న్యూస్ క్యూరియాసిటి కలిగిస్తోంది. ఇప్పటి వరకు యాక్షన్ కామెడీ, ఫ్యామిలీ ఎంటర్టైనర్స్ నుండి బయటకు రాని అనిల్.. ఈ సారి ఏకంగా యానిమేషన్ మూవీని రెడీ చేస్తున్నాడట. రామాయణను మైథాలజీ యానిమేషన్ మూవీగా తీసుకురావాలని స్కెచ్ వేశాడని బజ్. కెవిఎన్ ఈ సినిమాను నిర్మించనుందన్న రూమర్ చక్కర్లు కొడుతోంది. మహేష్ బాబుతో సినిమా అంటే రిస్టై ఇచ్చిన అనిల్ రావిపూడి.. ఈ గాసిప్స్‌పై కూడా స్పందిస్తాడేమో చూడాలి.

'ఆరుగురు పతివ్రతలు' రీ-రిలీజ్!



దివంగత దర్శకుడు ఈ.వి.వి. సత్యనారాయణ దర్శకత్వంలో తెరకెక్కిన సంచలన చిత్రం "ఆరుగురు పతివ్రతలు". అప్పట్లో వివాహ వ్యవస్థ, దాంపత్య జీవితంలోని సంక్లిష్టతలు, ఈగోలు మరియు కుటుంబ బంధాల నేపథ్యంలో సాగిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఓ సరికొత్త సంచలనం సృష్టించింది. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించడంతో పాటు ఆలోచింపజేసిన ఈ చిత్రం, ఇప్పుడు సరికొత్త హంగులతో మరోసారి థియేటర్లలో అలరించేందుకు సిద్ధమవుతోంది.

ఈ సినిమాను అక్టోబర్ 29న అత్యంత వైభవంగా గ్రాండ్‌గా రీ-రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో పాత క్లాసిక్ సినిమాలను 4k మరియు మెరుగైన సాంకేతిక హంగులతో రీ-రిలీజ్ చేసే ట్రెండ్ జోరుగా సాగుతోంది. ఈ నేపథ్యంలో వస్తున్న ఈ కల్ట్ ఫ్యామిలీ అండ్ బోల్డ్ ఎంటర్‌టైనర్ యూత్ ని, ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఒకేలా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.